# మదిలో వెన్నెల వెలిగే కన్నుల

## వి. వాణీప్రసాద్

"అమ్మా! పక్క వేసేశాము తొందరగా వచ్చెయ్యి పిల్లల పిలుపువిని నవ్వుతుంది వాసంతి డైనింగ్ టేబుల్‌ను చకచకా క్లీన్‌చేసి బయటికివచ్చింది

తెల్లని దుప్పటిని పరుచుకున్న పక్క పౌర్ణమి వెన్నెల్లో పాలకడలిలా కన్పించింది వాసంతికి వీస్తున్న చల్లగాలికి అల్లనల్లన కదులుతున్న దుప్పటికొసలు ఒడ్డుకు చేరుకుంటున్న కడలి తరంగాల్లాతో చాయామెకు

తన టేస్టునీ పిల్లలింతబాగా గుర్తు పెట్టుకుంటారు! ఓహ్! ఈ పిల్లలకి తను తల్లి అనుకున్న వాసంతి పెదవులపై సంతృప్తితో కూడిన చిరునవ్వు వెన్నెల వెలుగులో మెరిసింది

హాయిగా నిశ్వసిస్తూ పక్కపై వాలిపోయిన వాసంతి గుండెల్లో పరుచుకున్న ఆనందం ప్రకృతిని ముంచెత్తుతున్న పండు వెన్నెలను సైతం పరిహసించింది

పిల్లలేవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు కాని వాసంతి కళ్ళకు నిండుగా వెలిగిపోతున్న చంద్రుడు అతని దరహాస చంద్రికలే కన్పిస్తున్నాయి

తనకు చంద్రునికి - పున్నమినాటి వెన్నెలకు - తన జీవిత గమనానికి - తన భావోద్వేగానికున్న బంధం వాసంతిని హాయిగా చల్లచల్లగా గతంలోకి తీసుకువెళ్ళింది

* * *

దూరంగా నిలబడి తననే చూస్తున్న వాసంతిని ఇలా రామ్మా! మల్లెలను మాలగా కూరుస్తున్న సుభద్ర పిలిచింది

ఎందుకు? ఎందుకో అనుకుంటూ బెరుగ్గా భయపడుతూ ముందుకు కదిలి బారెడు దూరాన నిలిచింది వాసంతి వాసంతి కళ్ళల్లోని భయం కనిపెట్టినట్టుగా ఎందుకమ్మా అంత భయం? యిలా రా! పూలు పెట్టుకుంటావా? లాలనగా అంది సుభద్ర

ఎందుకు పెట్టుకోదూ? పెద్ద దండ పెట్టుకోవటం తనకెంతో యిష్టం - మనసులో అనుకుంటూ యిష్టమే నన్నట్టుగా తలూపింది వాసంతి

దండను వాసంతి తలలో పెట్టి చేతిలో అద్దం వుంచింది సుభద్ర

చెవులకు ప్రక్కగా జారి విచ్చుకుంటున్న పూలు కన్పిస్తున్నా తృప్తి కలగలేదు వాసంతికి వెనకో అద్దముంచి ఇప్పుడు చూసుకో అంది సుభద్ర

తన జడలో ఎంతపెద్దదండో! పువ్వుల వంటి కళ్ళు విచ్చుకోగా సుభద్రవైపు సంతోషంతో చూసింది వాసంతి అమ్మ కూడ యింతపెద్ద దండ పెట్టలేదు తనకు అందరికీ సరిపోవని అమ్మ అమ్మ గుర్తుకురాగానే వాసంతి చిన్నారి హృదయంలో అంతవరకు వున్న ఆనందం ఆవిరైపోయింది కన్నీళ్ళు జలజలా రాలాయి

అదేమిటి? ఎందుకు - ఎందుకేడుస్తున్నావు? గాబరాపడిపోతూ దగ్గరికి తీసుకుంది సుభద్ర చల్లని ఆ ఆత్మీయతకు మరింతగ వెక్కింది వాసంతి

చెప్పమ్మా! నాతో చెప్పవూ? నా బంగారుతల్లివి కదూ! ఎందు కేడుస్తున్నావు? అని బుజ్జగించి అడిగితే అమ్మకోసం ఆ పసి మనసు పడే వేదనకు గుండె నీరయింది సుభద్రకు తన చిన్నతనమూ అమ్మను పోగొట్టుకోవటమూ సవతితల్లి పెట్టిన రంపపుకోత అంతా మనోయవనికపై కదలి వాసంతిని అటువంటి అవస్థకు గురికానివ్వను తల్లికంటే మిన్నగా చూసుకుంటాను - అని నిర్ణయించుకుంది సుభద్ర

ఏడవకమ్మా - అమ్మే నన్ను పంపింది నీకోసమే నే నొచ్చాను అని ఒడిలోనే కాక గుండెల్లోను స్థానం కల్పించింది సుభద్ర

అలాంటి తొలిపరిచయం సుభద్ర వాసంతిల మధ్య ఎన్నో కూతుళ్ళలా కాక తల్లీ బిడ్డలలా వాత్సల్యాపేక్షలను పెంచి మమతా సుమాలను విరబూయించింది

రామారావుగారు విశాలక్ష్మమ్మతో జీవితాన్ని పంచుకోగా పుట్టిన పిల్లలు ముగ్గురూ ఆడపిల్లలే ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తూ యింటి వ్యవహారాన్నంతటిని యిల్లాలికే వదిలేసి ఉద్యోగ పరిధిలోనే బిగుసుకుపోయిన ఆయనకు భార్యా వియోగం బావురుమంటున్న యిల్లు వరుసగా ఎనిమిది, పది పన్నెండేళ్ళ వయసుల పిల్లలు దిక్కుతోచకుండా చేశాయి ఇంటిని పిల్లలను ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగ నడుపుకోవటంకోసం మరో యిల్లాలు తప్పనిసరైంది ఆయనకు

అనువుగా అటువంటి సంబంధంకోసమే సవతితల్లి కక్షతో ఎదురుచూస్తున్న సుభద్ర సవతితల్లి కర్కశ నిర్ణయానికి మారుమాటాడక తలఒగ్గింది సుభద్ర

చాలమంది కన్నెపిల్లల్లా ఏవేవో కలలుకంటు వాస్తవానికి దూరంగా పెరగలేదు సుభద్ర తండ్రి నిస్సహాయతను సవతితల్లి కాఠిన్యాన్ని మౌనంగా భరించింది కట్నకానుకలివ్వలేని తండ్రి పరిస్థితి తనను ఎవరికో ఒకరికి అంటగట్టి వదిలించుకోవాలనే సవతితల్లి పట్టుదలను అర్థంచేసుకున్నప్పటికీ - తప్పనిసరిగా ఒక కంటకావృతమైన మార్గంలో పయనించవలసవచ్చినప్పుడు ముళ్ళను ప్రక్కకు తొలగించి మార్గాన్ని సుగమంచేసుకోవటమో చేతనయితే ముళ్ళ స్థానంలో పూలను పేర్చుకోవటమో చేయవలసివుందని అందుకు ఎంతో సహనము నేర్పు అవసరమని సుభద్ర తెలుసుకుంది

అనతికాలంలోనే రెండవభార్యగా కాక సవతితల్లిగా కాక అమృతమూర్తిగా మాతృదేవతగా మమతల కోవెలగా రూపుదాల్చి తన గుండెల్లో వాసంతికి మాత్రం ఓ ప్రత్యేకస్థానాన్ని యిచ్చింది సుభద్ర

వాసంతికి చిన్నతనం నుండి వెన్నెల అంటే ఎంతో యిష్టం పౌర్ణమి ఎప్పుడో తండ్రినడిగి ఆ రోజు తన చదువు వ్రాతపని త్వరగా పూర్తిచేసుకుని వెన్నెలను తనివితీరా చూస్తూ పడుకుని ఎప్పటికో నిద్రపోయేది

ఆ రోజు సుభద్ర పెట్టిన పూలదండను అపురూపంగ చూసుకుంటు నలగకుండ జాగ్రత్తగ పడుకుని వెన్నెల్లోకి చూస్తూ - పిన్ని మంచిదే పాపం సవతితల్లి అంటే చందమామ కథల్లోని సవతితల్లిలా వుంటుందనుకుందే తను? ఈ పిన్ని అలాలేదే! ఎంతమంచిది? తన కెన్ని పూలుపెట్టింది? అలా అనుకుంటూనిద్రలోకి జారుకుంది వాసంతి ఆ రోజు

పిన్ని ఆపేక్షలో కన్నతల్లి ఒడిలో పెరిగినదానిలా ఎదిగింది వాసంతి తన యిష్టాన్ని అయిష్టాన్ని మనోభావాలను అన్నిటిని పిన్నికి చెప్పుకునేది వాసంతి అలాంటి యిష్టాల్లో వెన్నెలపట్ల తనకున్న ఆరాధనను విప్పిచెప్పుకున్నప్పుడు నీ జీవితం కూడా అలాగే ఆహ్లాదకరంగ వుంటుంది లేమ్మా! అని బుగ్గలునిమిరినప్పుడు సంతోషంగ నవ్వేసింది కాని ఆనాటి పిన్ని వాక్కు ఈ నాటి తన వర్తమానం అని గ్రహించుకున్నప్పుడు వాసంతి

హృదయం పిన్నిపట్ల భక్తి భావంతో కరిగి కర్పూరమైపోయింది

అక్కల పెండ్లిళ్ళు అయి వెళ్ళిపోయినా తను డిగ్రీలోకి వచ్చినా పిన్ని పక్కలోకి చేరితేనే తృప్తి వాసంతికి

ఓ పౌర్ణమినాటివేళ పిన్ని పక్కలోకి చేరి వెన్నెల్లోకి చూస్తున్నప్పుడు వాసంతి స్నేహితురాలు రమ నీ కెప్పుడూ పిన్ని పిన్ని పక్కుంటేదాలు మరేం అక్కర్లేదు అన్నయ్య క్రొత్త క్యాసెట్స్ తెచ్చాడు ఏందువుగాని పద వెన్నెల్లోకి చూస్తూ పడుకోవటంకాదు ఆ వెన్నెల్లో చక్కని సంగీతం వింటుంటే యింకెంత అద్భుతంగా వుంటుందో అనుభవంలోకి తెచ్చుకుందువుగాని అంటూ లాక్కువెళ్తుంటే పిన్ని కళ్ళల్లోని వెలుగు పెదవులపై మెరుస్తున్న చిరునవ్వులే అంగీకారంగా రమ వెంట నడిచింది వాసంతి

లాన్‌లో వేసవున్న కుర్చీలో కూలేస్తూ స్టీరియో ఆన్‌చేసి వస్తాను అని లోపలికి వెళ్ళింది రమ కాసేపట్లో స్టీరియోలో నుండి హాయిగా మృదు మధురంగా విన్పిస్తున్న పాటలోని భావం వాసంతిని రస ప్రపంచంలోకి తీసుకువెళ్ళింది ఇంతమంచి టేస్టుందా యితనికి? అని కూడా ఆశ్చర్యపోయింది

ఎండారబో సినట్లున్న వెన్నెల్లో ఆ చల్లని వేళలో ఆ గానంలో లీనమైన వాసంతి రమ ఏం మాట్లాడుతున్నదో ఏం చెప్తున్నదో వినలేదు పట్టించుకోలేదు

అంతేకాదు రమ స్థానంలో రమ అన్నయ్య రాజేంద్ర ఎప్పుడువచ్చి కూర్చున్నాడో కూడా గుర్తించలేదు

కాసెట్‌లో పాట మారిపోయి విన్పిస్తున్న ఫ్లూట్ వాయిద్యం బృందావనంలోకి తీసుకు వెళ్తున్నట్లుగా అన్పించసాగింది వాసంతికి

వాసంతిగారూ! వాసంతిగారూ!

సంగీతప్రపంచంలో విహరిస్తున్న వాసంతి ఉలిక్కిపడింది ఎవరు? ఎవరో తనను పిలుస్తున్నారు ఈ లోకంలోకి వచ్చిన వాసంతి ఎదురు కుర్చీలో కూర్చున్న రాజేంద్రను చూసి బిడియపడి



పోయింది లేచి వెళ్ళిపోతే బాగుండదేమో నని కుర్చీకే అతుక్కుపోయింది

ఆ వాయిద్యమంటే మీ కంత యిష్టమా? మృదువుగా అడిగాడతను

ఊ తలూపింది వాసంతి బిరుకుగా

రెండు మూడుసార్లు పిలిచాను

ఛ! మరీ యింత పరధ్యానమేమిటి? సంగీతమంటే ఎంత యిష్టమయితేమాత్రం? అయినా ఈ రమేది? ఎక్కడికి పోయింది? రమను మనసులోనే తిట్టుకుంది వాసంతి వస్తున్నదేమోనని లోపలికి దృష్టి సారించింది

రమ కోసం చూస్తున్నారా?

పట్టుబడ్డట్టుగా తల త్రిప్పుకుంది వాసంతి

ఏం? రమతో తప్ప నాతో మాట్లాడకూడదా?

మీతో నా?

ఊఁ! నాతోనే ఓ స్నేహితునిగా భావించి మాట్లాడండి రాజేంద్ర వాసంతి ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు

వాసంతి కనుదోయి వాలిపోయింది

# మదిలో వెన్నెల.

పోనీ నేనే మీతో మాట్లాడనా? దరహాసంతో అన్నాడతను

ఇప్పుడు మాట్లాడుతూనే వున్నారుగా! మనసులో నే అనుకుంది వాసంతి ముఖపరిచయం తప్ప తమ మధ్య మాట్లాడుకునేంత సాన్నిహిత్య మెక్కడిది! ఇతనితో తనేం మాట్లాడుతుంది? ఆలోచిస్తోంది వాసంతి

అసలు మిమ్ములను పిలుచుకు రమ్మని నేనే పంపాను వాసంతిగారూ! మెల్లగా అన్నాడు రాజేంద్ర

ఎందుకు? ఎంధుకు?? గుండెల్లో కదులాడిన ప్రశ్న కళ్ళల్లోకి చేరి ప్రశ్నార్థకంగ నిలిచింది

ఆ కళ్ళల్లోకి నిశితంగా చూసిన రాజేంద్ర అన్నాడు మీ కళ్ళకు బాష కూడ వచ్చా? అని

వాసంతి కళ్ళు వ సంతి ప్రమేయంలేకుండానే వాలిపోయాయి

అసలిలా చెప్పాలి? ఎలా మొదలుపెట్టాలి? తనలో తను అనుకుంటున్నట్లుగా రాజేంద్ర స్వరం మంద్రంగ పలికింది

వాసంతికి నవ్వొచ్చేసింది అయినా బయటికిరాకుండ బుగ్గల సొట్టల్లోకి అదిమేసింది

ఇంతలో రాజేంద్ర స్వరం మంద్ర గంబీరంగా వాసంతి కర్ణపుటాల్లోకి అక్షరంగ పలుకుగా భావంగ లయబద్ధంగా చేరటం ప్రారంభించింది

వాసంతిగారూ! రమ స్నేహితురాలుగా నాకు మీరు మూడు సంవత్సరాలుగా తెలుసు కాని నాకు మీరు ఎంతో ఆత్మీయురాలుగా హృదయబాంధవిగా కన్పిస్తారు బహుశః అది నా భావనే ననుకోండి అసలు మిమ్ములను తలుచుకుంటేనే చిత్రమైన బావంతో నా హృదయం స్పందిస్తుంది

మీ సమక్షంలో కూర్చోవాలని మనసు విప్పి మాట్లాడాలని యింకా యింకా మీ కిష్టమైతే నా జీవితంలో సగభాగాన్ని మీ కిచ్చేయాలని యిలా ఏదో ఏదో ఎన్నో అన్పిస్తాయి నా యీ భావాన్ని మీకు చెప్పాలని మీ అభిప్రాయాన్ని తెలుసుకోవా లని చాలరోజులనుండి ప్రయత్నిస్తున్నాను అది యిప్పటికి సాధ్యపడింది నిదానంగ ఆలోచించుకుని మీ సమాధానం చెప్తారుకదూ!

కొంచెంసేపటికి గాని ఒక స్వప్నావస్థనుండి ఒక అద్భుతాన్నుండి తేరుకున్నట్లు కాలేదు వాసంతికి

ఏమిటి? యితనంటున్నది? తన జీవితభాగ స్వామిని కమ్మంటున్నాడా? అంగికారం అడుగు తున్నాడా? అది నిజమా? ఆశ్చర్యంలో మునిగి పోయింది వాసంతి

ఒక్కనాడు కూడ తను అతనికి సన్నిహితంగ వెళ్ళలేదే! రమ కోసం వెళ్తే అతను తారసపడితే కూర్చోండి రమ లోపలుంది ఎలుస్తానని లేదా రమను ఎలవడమో చేసేవాడతను

ఐతే రాజేంద్ర హృదయంలో తన స్థానం యిలాంటిదా? తనను చూడగానే నవ్వే అతని చిరునవ్వు వెనక యింతటి గౌరవభావం వుందా?

ఇంతమంచి హృదయం ఉద్యోగం అందం హుందాతనం అన్నీవున్న యితడికి ఏ ఆడపిల్ల తల్లిదండ్రులైనా వేలుపోసి కాళ్ళు కడుగుతారు కాని తన ఆదర్శాలను ప్రక్కకు నెట్టి చూసినా తన తండ్రి ధనవంతుడుకాదు సామాన్య సంసారం నడుపుతున్న మధ్యతరగతి కుటుంబీకుడు కట్నాల నిచ్చెన నెక్కగల స్థితిలో లేడు వాసంతి మనసులో తమ ఆర్థిక పరిస్థితిని గురించిన ఆలోచన

కాని కాని మా నాన్నగారు కట్నం గొంతు కూడదీసుకుంది వాసంతి

ఇవ్వలేరు అంటారు మీ కుటుంబపరిస్థితి నాకు తెలియదా వాసంతి అసలు కట్నాల ప్రసక్తేలేదు కేవలం మీ అంగీకారం మాత్రమే అడిగాను మధ్యలో నే అందుకున్నాడు రాజేంద్ర

ఇలా అన్న కొంతమంది యువకులు తీరా సమయమొచ్చేటప్పటికి విషయాన్ని పెద్దవాళ్ళ మీదకు నెట్టివేసి ఆడ పిల్లల తల్లి దండ్రులను యిబ్బంది పెట్టిన సందర్భాలు గుర్తుకువచ్చాయి వాసంతికి

ఏమిటి ఆలోచిస్తున్నారు? నమ్మకం కలగటం లేదా? నేను నిజమే చెప్తున్నాను వాసంతీ! కట్నాల కోరల్లో చిక్కుకున్న ఆడపిల్లల వ్యథాభరిత జీవితాల గురించి నాకు తెలియదా? అందుకే నాకు నచ్చిన ఒక్క ఆడపిల్ల జీవితంలో నయినా కట్న సమస్యలేకుండా వివాహం జరగాలని కోరుకుంటు న్నాను ఆచరిస్తానుకూడా మీ కిష్టమయితే మీ పెద్దవాళ్ళను సంప్రదిస్తాను మా యింట్లో నా యిష్టాన్ని ఎవరూ కాదనరు ఎంతో నిశ్చయంగా నచ్చచెప్తున్నట్లుగ అన్నాడు రాజేంద్ర

సిగ్గు బిడియం యిష్టం సంతోషం అన్నీ అన్నీ ఒకక్షణంపాటు వాసంతి ముఖంలో ప్రస్ఫుటిం చాయి

ఆ ఒక్కక్షణం కూడ రాజేంద్ర దృష్టిని దాటి పోలేదు మురిపెంగ చూసుకుంటున్న రాజేంద్రతో పెద్దవాళ్ళను సంప్రదించండి అనేసి కుర్చీలోంచి లేచింది వాసంతి

ఈ విషయం ఎన్నికి చెప్పాలి తొందర తపన ఉహూ అతనిద్వారానే తెలియాలి అప్పుడు ఎన్ని తన చెంపలునిమిరి అదృష్టవంతురాలివి వాసంతీ అనాలి ఎన్ని ముఖంలో ని ఆ వెలుగు తను చూడాలి అంతే ఎలా యింటికి చేరిందో కూడా తెలియదు వాసంతికి

అలా రాజేంద్ర తన జీవితంలో భాగంపంచు కొమ్మని కోరింది పున్నమి వెన్నెలలో నే

తల్లంతటి ఎన్ని లభించింది ఈ వెన్నెల్లోనే

ప్రేమమూర్తయిన భర్త తోడు దొరికింది ఈ వెన్నెల్లోనే ఒక స్త్రీలోని మాతృత్వం తనను వాత్సల్యాపేక్షలతో ముంచెత్తితే

ఒక పురుషుని అనురాగం తనను పరవశింప చేస్తున్నది జీవితం ఎంతో చిన్నది ఆ జీవితంలో నే యితరుల జీవితాల్లో వెలుగును నింప సంతోష పెట్టే సహృదయులెంతమందీ సమాజంలో?

ఎన్నిలాంటి స్త్రీలు రాజేంద్ర వంటి యువకులు అధికసంఖ్యలో ఉన్ననాడు యీ సమాజం శీతల వెండివెన్నెల వెలుగుజిలుగులలో ప్రకాశించే ప్రకృతిలా మెరిసిపోదూ? ఆహ్లాదకరంగా భాసించదూ?

సహస్ర కిరణాలతో పక్కపై పరుచుకున్న వెన్నెల తన గుండెల్లోనే పరుచుకున్నట్లుయింది వాసంతికి మనసులోని వెన్నెల జీవితాన్ని పండిస్తుంటే వెలుగునిండిన కళ్ళతో ఆదమరచి నిద్రిస్తున్న భర్తను పిల్లలను ప్రేమగా ఆర్తితో చూసుకుంది వాసంతి ●

